


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 335 శనివారం 30-11-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..



# ఐక్యది మన ఆయుధం

## పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం

**న్యూఢిల్లీ, నవంబర్ 29:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం దిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం? అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు. “పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పార్టీ పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది” అని ఖర్గే తేల్చి చెప్పారు.”సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు కచ్చితంగా ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (%జుఎవీ%) ఎన్నికల ప్రక్రియను అనుమానాస్ప దంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఎలక్షన్ కమిషన్? వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి సాధించిన ఫలితాలు, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోని ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్ఫ్యూజన్‌లో పడ్డారు” అని ఖర్గే అన్నారు. “కాంగ్రెస్ కచ్చితంగా ఎన్నికల వ్యూహాన్ని మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరిచేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. దేశంలో ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇది పెద్ద కుదుపే అని చెప్పవచ్చు. కనుక పార్టీ బలోపేతానికి కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందడం కాకుండా, పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలి” అని ఖర్గే సూచించారు.

- ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి
- పార్టీ విజయమే తమ గెలుపుగా భావించాలి
- పార్టీ బలంపైనే మన శక్తి ఆ ధారపడి ఉంటుంది
- మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఆశించినట్లుగా లేవు
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక నిర్ణయాలు

# బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితం

- బోనస్ తీసుకున్న రైతుల్లో ఆనందం
- రైతుబంధు కంటే బోనస్సే ఇవ్వాలని రైతుల అభిప్రాయం
- రైతులంటే అందరికీ దానం చేసే జాతి
- వాతావరణానికి అనుగుణంగా పంటలు పండించాలి
- రైతు పండుగ వేదికలో తుమ్మల నాగేశ్వరరావు

**తొలి సమయం, హైదరాబాద్, నవంబర్ 29:**



రైతులంటే అందరికీ దానం చేసే జాతి అని, వాతావరణానికి అనుగుణంగా అన్నదా తలు పంటలు పండించాలని స్టేట్? అగ్రికల్చర్? మినిస్టర్? తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో జరిగిన రైతు పండుగ వేదికగా మంత్రి తుమ్మల మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మహబూబ్‌నగర్‌కు జీవనాడిగా అభివర్ణించారు. పాలమూరుకు వలసల జిల్లా అనే పేరు ఉందని, ఇకపై పాలమూరుకు వేరే ప్రాంతాల నుంచి వలసలు రావాలని కోరారు. ఇక్కడి నుంచి వెళ్లకూడదన్న ఆయన, రైతులకు ఎన్ని బాధలున్నాయో.. ప్రభుత్వానికి అన్ని సమస్యలున్నాయని పేర్కొన్నారు. వచ్చే నాలుగేళ్లలో మహబూబ్‌నగర్‌లోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ ప్రణాళిక రూపొందించాల్సి ఉందని, రాష్ట్రానికి పెట్టుబడి పెట్టే జిల్లా మహబూబ్‌నగర్ కావాలని ఆకాంక్షించారు. బోనస్ తీసుకున్న రైతులు ఆనందంగా ఉన్నారన్న మంత్రి, బోనస్ వల్ల రైతుకు రూ. 12 వేల నుంచి రూ. 15వేలు వస్తున్నాయని స్పష్టంచేశారు. బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితం దక్కుతుందని, రైతుబంధు కంటే బోనస్ బాగుందని కొందరు రైతులు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ఒకానొక సందర్భంలో రైతుబంధు కాదు, బోనస్ ఇవ్వాలని రైతులు అంటున్నారని పలికారు. రైతుల అనుభవాల ప్రకారం నిర్ణయాలు తీసుకుంటామన్న ఆయన, రైతుకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. అన్నదాతలు తమకు ఏ పథకం మంచిదో చెబితే, ఆ స్కీములనే కొనసాగిస్తామని అన్నారు. అన్నీ చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పమన్న తుమ్మల, అది చేస్తాం.. ఇది చేస్తాం.. అని రైతులను ఆశలు పల్లకిలో ఊరేగించమని పునరుద్ఘాటించారు. న్యాయంగా, ధర్మంగా ప్రభుత్వం చేయాల్సిందంతా చేస్తామని మంత్రి తుమ్మల అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మంత్రి తుమ్మల తీవ్రంగా ఆరోపించారు. అంతకముందు జరిగిన సభల్లో మంత్రి మాట్లాడుతూ, సన్నబియ్యానికి బోనస్ కచ్చితంగా ఇస్తామని డిసెంబరు 7లోగా రైతు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని, కేబినెట్ సబ్-కమిటీ రిపోర్ట్? వచ్చిన తర్వాత రైతుభరోసా ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలు ఆయా పార్టీలో అంతర్గత ఆధిపత్యం కోసమో అధికారంలోకి రావాలన్న ఆత్రుతలోనో రైతాంగాన్ని బలిపెట్టవద్దని మంత్రి తీవ్రంగా ధ్వజమెత్తారు.

# సహకార సొసైటీలు రెగ్యులర్ ఉద్యోగులతో పాటు సమానంగా ఐఆర్

- యూనివర్సిటీ , ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులకు వర్తింపు
- సమాన మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం
- మూల వేతనంపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**తొలి సమయం, హైదరాబాద్, నవంబర్ 29:**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్నిరోజులుగా ప్రజా విజయోత్స వాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా సహకార సొసైటీలు, ప్రభుత్వ రంగ సంస్థలు, యూనివర్సిటీ ఉద్యోగులకు ఐఆర్/మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మూల వేతనంపై 5 శాతం ఐఆర్ (మధ్యంతర భృతి) మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ శు క్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రభుత్వ రంగ సంస్థలు, సహకార సొసైటీలు, యూనివర్సిటీ ఉద్యోగులకు ప్రస్తుతం అందుతున్న మూలధన వేతనంపై 5 శాతం మధ్యంతర భృతి మంజూరు చేస్తూ తెలంగాణ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో.. ఈ రంగంలోని ఉద్యోగులకు పెరిగిన జీతాలు అందుకోనున్నారు. క్రితం ఏడాది అక్టోబర్ లో ప్రభుత్వ ఉద్యోగులు, ఫించన్ దారులకు తెలంగాణ ప్రభుత్వం మధ్యంతర భృతిని పెంచింది. అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఆ నిర్ణయంతో లబ్ధి పొందారు. కాగా.. వారికి సైతం అప్పట్లో 5 శాతమే మధ్యంతర భృతిని అందించారు. ఇప్పుడు.. ప్రజా విజయోత్సవాల నేపథ్యంలో మిగతా ఉద్యోగుల నుంచి వస్తున్న వినతులను పరిగణలోకి తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం.. అందరికీ మేలైన నిర్ణయం తీసుకోవాలని భావించింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ రంగ ఉద్యోగులకు సైతం మధ్యంతర భృతిని మంజూరు చేస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.



# ప్రభుత్వ ఏర్పాటుపై సానుకూల చర్చలు

## రెండు రోజుల్లో సీఎంపై నిర్ణయం : ఏక్‌నాథ్ షిండే

**ముంబై, నవంబర్ 29 :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడై వారం రోజులు గడుస్తున్నా.. ఇప్పటి వరకూ సీఎం ఎవరన్న సందిగ్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఒకటి లేదా రెండు రోజుల్లో దీనిపై ప్రకటన వస్తుందని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తాజాగా వెల్లడించారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లతో కూడిన మహాయుతి కూటమికి మెజారిటీ వచ్చినా సీఎం ఎవరన్న సంగతి తేలలేదు. సీఎం అభ్యర్థి ఖరారు విషయమై గురువారం దేశ రాజధానిలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ మిత్రపక్షాల భేటీ జరిగింది. ఈ భేటీ అనంతరం షిండే మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డాతో సానుకూల చర్చలు జరిగినట్లు తెలిపారు. సీఎం పదవిపై ఒకటి లేదా రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ అంశంపై ముంబైలో మరోసారి చర్చించిన అనంతరం నిర్ణయం ప్రకటించనున్నట్లు తెలిపారు. మిత్రపక్షాల మధ్య మంచి సమన్వయం ఉందన్నారు. త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక



సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్టు తెలుస్తున్నది. ఇక ముఖ్యమంత్రి తోపాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకో నున్నట్లు తెలిసింది.

# రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

## సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 29:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్‌లో జిల్లా ఇన్‌చార్జి మన్నెం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో దీక్షా దివస్



జరుపుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లాలో మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు దీక్షా దివస్‌లో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఇతర నేతలు దీక్షా దివస్ నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుగుతోంది. మెదక్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో దీక్షా దివస్ వేడుకలు జరుగుతున్నాయి.

# మీని వాటర్ స్కీంకు తొలగని అడ్డంకులు

**మున్సిపల్ అధికారులను అడ్డుకున్న స్థానికులు**

**తాగునీటి సమస్యకు పరిష్కారం ఎప్పుడు?**

**అధికారులపై తిరగబడుతున్న వైనంపై విమర్శలు**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం నవంబర్29:** కొత్తగూడెం మున్సిపాలిటీ నుండి విడుదలైన 2 లక్షల రూపాయల నిధులతో మినీ వాటర్ స్కీమ్ ద్వారా వార్డు ప్రజల దాహార్తిని తీర్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేయగా కౌన్సిల్ తీర్మానం మేరకు ఈ మినీ వాటర్ స్కీమ్‌కు నిధులు మంజూరు చేశారు. బోర్ పంపు కోసం జియాలజికల్ సర్వే బృందం నీటి కోసం వార్డులో నాలుగు చోట్ల పరిశోధన చేయగా హిందూ స్మశాన వాటికకు వెళ్ళే మూల మలుపు మీద ఉన్న ప్రభుత్వ స్థలంలో నీరు సంవృద్ధిగా ఉన్నట్లు అధికారులు గుర్తించి అక్కడ బోర్ వేస్తే స్కీమ్ ముఖ్య ఉద్యేశ్యం సంపూర్ణం అవుతుందని మున్సిపాలిటీ అధికారులు బోర్ వేశారు. అయితే ఆ స్థలంపై కన్నేసిన కొందరు నలుగురికి తాగు నీరు అందించాలన్న మీని వాటర్ స్కీమ్‌కు అడ్డుపడ్డారు. ఇదే క్రమంలో దీనిపై దుష్ప్రచారానికి తెరలేపి ఎలాగైనా మినీ వాటర్ స్కీమ్‌ను రద్దు చేసి స్థలాన్ని కబ్జా చేయాలనే దురుద్ధేశ్యంతో ఈ స్కీమ్‌ను అడ్డుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో తాగునీటి ఎద్దడి సమస్యను పరిష్కరించేందుకు ఈ స్కీమ్‌ను అమలు చేస్తున్నారు. ఈ స్కీమ్ ద్వారా ప్రతి వార్డుకు రూ 2లక్షలు కేటాయించింది మున్సిపాలిటీ. దీనిపై కౌన్సిల్ సైతం ఆమోదం తెలిపింది. కిన్నెరసాని పైపులైన్ సమస్యల వలన కొత్తగూడెం మున్సిపాలిటీలోని 36వార్డు ప్రజలకు తాగునీటి సమస్య తీవంతంగా తలెత్తుతోంది. దీనికి తోడు వార్డు ప్రజలకు నీటి ట్యాంక్ ద్వారా నీరు అందిచడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. పట్టణ ప్రజలు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్న నేపథ్యంలో పట్టణంలో నీటి సమస్యను తీర్చేందుకు ప్రత్యామ్నాయంగా ఈ స్కీమ్‌ను ప్రవేశ పెట్టింది ప్రభుత్వం. వార్డుల్లో నీటి సమస్య తలెత్తినప్పుడు ఏరియాలోనే బోర్ల ద్వారా నీటిని వార్డు ప్రజలకు సకాలంలో అందించేదుకు ఈ పథకం ఎంతగానో



ఉపయోగ పడుతుంది. వచ్చే వేసవి దృష్టిలో పెట్టుకుని ఈ స్కీమ్‌ను అన్ని వార్డుల్లో త్వరితగతిన పూర్తి చేశారు. అయితే 24 వార్డులో మాత్రం కొందరి స్వార్థం అక్కడి ప్రజలకు శాపంగా మారింది. తాగునీటి రాజకీయలు తగవని, ప్రజల ప్రయోజనార్థం తలపెట్టి మంచి పనులకు మోకాలొడ్డడం ఏంటంటూ బస్తీ వాసులు మండిపడుతున్నారు. ప్రభుత్వం వేసిన బోర్ పంపుకు మోటర్ బిగించకుండా అడ్డుకుంటున్న వారిపై ఉన్నతాధిగారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మినీ వాటర్ స్కీమ్ ద్వారా వేసిన బోర్ పంపుకు మోటర్ బిగించి తమకు తాగునీటి ఎద్దడి నుండి ఉపశమనం కల్పించాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తే సీరియస్ చర్యలు

**- సీజినల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- ప్రభుత్వం వసతి గృహాలపట్ల సీరియస్ అబ్జర్వేషన్ - దృష్టికి వస్తే అంతే సంగతి..**





**తొలి సమయం తొర్రూర్ నవంబర్ 29:** విద్యార్థుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించినట్టు ఏ మాత్రం మా దృష్టికి వచ్చినా సీరియస్ చర్యలు ఉంటాయని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు ఎస్ఎస్సి ఝూన్సీ రెడ్డి హెచ్చరిక చేశారు.. పాలకుర్తి మండలంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె అనేక విషయాలు మాట్లాడారు.. హాస్టల్లోని తరగతి గదుల నిర్వహణ, తాగునీటి సౌకర్యం భోజన నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు చెత్త మరుగుదొడ్లు నిర్వహణ వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులతో ఆత్మీయ పలకరింపుతో ఇంట్రాక్ట్ అయ్యారు.. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు ఒకవేళ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించినట్లు మా దృష్టికి వస్తే సీరియస్ చర్యలు ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో శాసన సభ్యురాలు వెంట ప్రజా ప్రతినిధులు ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాఠశాల యజమాన్యం స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ప్రభుత్వం అంటేనే నిరుపేదల అభివృద్ధి,

# ఆరోగ్యం కోసం పని చేయడం

**ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి**




**తొలి సమయం తొర్రూరు నవంబర్ 29:** ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన అంటేనే నిరుపేదల అభివృద్ధి ఆరోగ్యం కోసం పనిచేయడం అని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝూన్సీ రెడ్డి అన్నారు. అనారోగ్య రీత్యా బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూరు మండలం మరియు పట్టణ కేంద్రం, రాయపర్తి పెద్ద వంగర మండలాలకు వివిధ గ్రామాల 163 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 56 లక్షల 42 వేల 500 రూపాయల ఇవ్వగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా శాసనసభ్యురాలు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని అన్నారు ఎప్పుడూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసమే పని చేస్తుంది అన్నారు ఇంత పెద్ద మొత్తంలో రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు రాబోయే రోజుల్లో పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను రూపకల్పన చేస్తూ ఉందని అన్నారు అప్లికేషన్ గడువును ఆరు నెలల వరకు పెంచిన ఘనత సీఎంకు దక్కింది అన్నారు ప్రజలందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అప్లికేషన్లపై కార్యకర్తలు అవగాహనను కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అమ్యా నాయక్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ రవీందర్ రెడ్డి ముద్దసాని సురేష్ సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ వార్డు కౌన్సిలర్లు పార్టీ ముఖ్య నాయకుడు గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 30న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్‌కు పిలుపు



**తొలి సమయం ఇల్లందు నవంబర్ 29:** స్థానిక ఇల్లందు సిపిఎం పార్టీ ఆఫీస్ లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్త సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్య అభిమన్యు మాట్లాడుతూ రాష్ట్రంలో వరుసగా ఫుడ్ ఫాయిజన్ ఘటనలు జరుగుతున్నయి అన్నారు ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదుఅన్నారు . .పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు,గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయి అన్నారు రక్షణ కరువై, పర్యవేక్షణ లేకుండా పోతున్నాయి. రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి మంత్రి లేకుండానే 1 సంవత్సరం గడిచిపోతుంది.అన్నారు ఈ సమస్యలు పై కనీసం సమీక్ష చేసే పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయింది. అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుంది. తక్షణమే ముఖ్యమంత్రివిద్యాశాఖ, వసతిగృ హాలు, గురుకులాలు, కెజిబివిలపై రివ్యూచేసి, సమస్యలు పరిష్కారం చేయాలని. విద్యాశాఖ మంత్రి ని నియమించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్యపై ఎస్ఎఫ్ఐ పోరాడుతుంది అన్ని అన్నారు. 30న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో వెంకటేష్ కరుణాకర్ నవీన్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంక్షోభం లో కూడా మాటకు

# కట్టుబడుతున్న ప్రభుత్వం

**నిరుపేదలు హాస్పిటల్ లో ఖర్చుపెట్టిన**

**డబ్బులు రిలీఫ్ ఫండ్ తిరిగి ఇస్తున్నాం..**

**87 మంది లబ్ధిదారులకు, 87,10,092 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేత..**

**ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి**



**తొలి సమయం తొర్రూరు నవంబర్ 29:** గత ప్రభుత్వం చేసిన అప్పుల కుప్పలో వికసించిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరని ఆర్థిక సంక్షోభంలో ఉండి కూడా మాటకు కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు ఎస్ఎస్సి ఝూన్సీ రెడ్డి అన్నారు పాలకుర్తి మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 87 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు ఈ చెక్కుల విలువలు (87, 10, 092 విలువ ఉంటుంది.) ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బడుగు బలైన వర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి మొక్కవోని లక్ష్యం పని చేస్తున్నారని అన్నారు పేద ప్రజల సంక్షేమం కోసం శశవిశలు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు, నిరుపేదలు ఆసుపత్రిలో ఆపత్కాలంలో ఖర్చు చేసిన డబ్బులను తిరిగి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇప్పిస్తోందని.. అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్ఎస్సి ఝూన్సీ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల అధ్యక్షులు గిరగాని పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మంజుల భాస్కర్ తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి కుమారస్వామి పార్టీ సీనియర్ నాయకులు వివిధగ గ్రామ పార్టీ అధ్యక్షులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## దామగుండం అటవీ ప్రాంతంలో కార్చిచ్చు!

**భారీగా ఎగిసిపడుతున్న మంటలు**

**హైదరాబాద్, నవంబర్ 29:** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండంలోని అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దీంతో అడవిలో మంటలు భారీగా ఎగసిపడు తున్నాయి. అయితే మంటలకు కారణాలు తెలియరవడంలేదు. నిన్న మధ్యాహ్నం నుంచి అడవిలో మంటలను గమనిస్తున్నట్టు స్థానికులు తెలిపారు. దీంతో పోలీసులు, అటవీ, అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. ఇటీవల అటవీ ప్రాంతాన్ని నేవీ రాడార్ అధికారులు మ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎంతమేర అటవీ ప్రాంతం నష్టమైంది అనే విషయాన్ని అధికారులు తేల్చాల్సి ఉంది. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.అటవీ ప్రాంతంలో కార్చిర్చు రేగడం ఇది ఒక్కసారే కాదు. ఇంతకు ముందు కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.

# సకల శాస్త్రాలకు మూలాధారం ఘణితమే

## ఏంఇఓఎస్ వెంకటేశ్వరరావు




**తొలి సమయం ఎడ్యుకేషన్ మహబూబాబాద్ నవంబర్ 29:**
సకల శాస్త్రాలకు మూలాధారం గణితమే అని ఎంఈఓ వెంకటేశ్వరరావు అన్నారు తెలంగాణ గణితపురం రాష్ట్ర ఆదేశాల మేరకు మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత పోటీలు జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ (బాయ్స్) మహబూబాబాద్ లో నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. గణితము ముఖ్యమైన సబ్జెక్టు కనుక దానిలో మంచి మార్కులు సాధించాలని అన్నారు గణిత టాలెంట్ టెస్టులో జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో రాణించాలని కోరారు ఈ సమావేశానికి స్థానిక ప్రధానోపాధ్యాయులు ఏం కొట్యా శ్రీధర్ జిల్లా కోశాధికారి ఆర్ శ్రీధర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ కాసం శ్రీనివాస్ రావు జిల్లా అకాడమిక్ కన్వీనర్ కే శ్రీవాణి మండల ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ కోశాధికారి కె శ్రీనివాస్ ఎం శ్రీనాథ్ ఎం వెంకన్న ప్రసాదులు పాల్గొన్నారు అనంతరం బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జరిగింది ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానం వి విగ్నేష్ జడ్పీహెచ్ఎస్ కంబాలపల్లి ద్వితీయ స్థానం శివకుమార్ కంబాలపల్లి తృతీయ స్థానం జెడ్ పి హెచ్ ఎస్ మహబూబాబాద్ తెలుగు మీడియం ప్రథమ స్థానం జి సంధ్య జెడ్ పి హెచ్ ఎస్ పర్వతగిరి ద్వితీయ స్థానం జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి నగేష్, తృతీయ డి సుశాంత్ పర్వతగిరి.. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు

# పూనెం రమేష్ వెంటనే కోర్టులో హాజరు పరచాలి

## ఇల్లందులో న్యూడెమోక్రసీ నిరసన ప్రదర్శన

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 29:**
సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, దళ కమాండర్ కామ్రేడ్ పూనెం రమేష్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేస్తూ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందు పట్టణంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. గోవిందు సెంటర్ నుండి ప్రారంభమైన ప్రదర్శన మెయిన్ బజార్ మీదుగా కొత్త బస్టాండ్,బుగ్గ వాగు వంతెన, ఆమ్ బజార్, జగదాంబ సెంటర్నుండి పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య,బండారి ఐలయ్య, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ.. నవంబర్ 28 గురువారం సాయంత్రం ఇల్లందు మండలం ఎల్లాపురం గ్రామంలో అనారోగ్యంతో ఉన్న పూనెం రమేష్ ను పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించారన్నారు ఇప్పటి వరకు రమేష్ ఆచూకీని పోలీసులు ప్రకటించక పోవడంతో కుటుంబ సభ్యులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పోలీసులు అనుసరిస్తున్న వైఖరి రమేష్ కు ప్రమాదాన్ని తలపెట్టేందుకు పూనుకుంటారని అనుమానాలు వ్యక్తం చేశారు . రమేష్ కు హాని చేయడం రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా భావించాల్సి వస్తుంది అన్నారు. పూనెం రమేష్ దశాబ్దాలుగా ఆదివాసి,పేద ప్రజల పక్షాన పోడు భూముల రక్షణకై పోరాడటమే, వారికి అండగా ఉద్యమించడమే నేరమా? అని ప్రశ్నించారు. ప్రజల కోసం అను నిత్యం పోరాడుతున్న రమేష్ ను ఎలాంటి చిత్రహింసలకు గురి చేయకుండా,ప్రాణహాని తలపెట్టకుండా,తక్షణమే కోర్టులో హాజరు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రమేష్ ని కోర్టులో హాజరు పరిచే వరకు జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ, ప్రజా



సంఘాల నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు,కొక్కు సారంగపాణి,గౌని నాగేశ్వరరావు, ఎం.యాకన్న,గుగులోతు సక్రు, వై.ప్రకాష్, జానకి, డి.ప్రసాద్, కుంజ కృష్ణ, పొడుగు నరసింహారావు, ఎట్టి నరసింహారావు,సూర్ణ పాక నాగేశ్వరరావు,హెచ్.లింగ్య, భూక్య హర్జ్య, మోకాళ్ళ రమేష్, పూనెం రంగన్న, చింత ఉదయ్, వాంకుడోత్ సరోజన, కల్తీ సుభద్ర, కల్తీ కోటమ్మ, చింత రజిత, జోగ కాంతారావు,చింత నరసింహారావు, గొగ్గల రాజు, వాంకుడోత్ మోతిలాల్, అటికం శేఖర్, పూనం కోటన్న, జరుపుల కిషన్, భూక్య మాంగ్య, కల్తి సీతారాములు, బొగ్గారపు వెంకన్న, మోకాళ్ళ కృష్ణ, తొగర సామేలు,శంకర్,మాలు, ఎనగంటి రమేష్, బి.వీరన్న, చంద్రకళ, రామిశెట్టి నరసింహారావు, జి.సదయ్య, మండల వెంకన్న,గొగ్గల రామచంద్రు,ఇరుప పగడయ్య,విజయ్, పందిర్లపల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# జీవిత బీమా రంగంలో ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంట్ ను వ్యతిరేకించండి



**తొలి సమయం వరంగల్ నవంబర్ 29:**
నేదునూరి రాజమౌళి మరియు మంజునాథ్లు దేశంలో పాలకవర్గాలు నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాల పేరుతో ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తున్నాయి అని నేదునూరి అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు, ప్రైవేట్ పెట్టుబడిదారులకు విదేశీ పెట్టుబడిదారులకు నూరు శాతం ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్మెంటును జీవిత బీమా సంస్థ లోకి ఆహ్వానించడానికే అంటూ నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తినారు. శుక్రవారం రోజున ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పిలుపులో భాగంగా వరంగల్ ఎల్ఐసి డివిజన్ ఆఫీసు ముందు ధర్నా కల్లూరి శ్రీనివాస్ కుముటం స్వామి సాధు నరేందర్ అధ్యక్ష వర్గంగా ధర్నా చేసారు ధర్నా కార్యక్రమానికి అతిథులుగా హాజరైన నేదునూరి రాజమౌళి మంజునాథులు మాట్లాడుతూ..ప్రభుత్వ రంగంలో జీవిత బీమా సంస్థను కొనసాగించాలని ఏజెంట్ల యొక్క సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ప్రపంచంలో కార్మిక వర్గం ఇటీవల కాలంలో అనేక దేశాలలో వామపక్ష పోరాట శక్తితో కలిసి పోరాటాలు నిర్వహించారు అన్నారు శ్రామిక వర్గ శ్రేయో రాజ్యాలను ఏర్పాటు చేశారు అన్నారు లాటిన్ అమెరికా దేశంలో విశాల వేదిక ఏర్పాటు చేసుకొని యముండు నాయకత్వంలో వామపక్ష కూటమి ఏర్పడిందని,నేపాల్ లో శ్రీలంకలో శ్రామిక వర్గ శ్రేయో రాజ్యాలు ఏర్పడడం భారతదేశ కార్మిక వర్గానికి ఎంతో చోదక శక్తిగా నిలుస్తున్నాయన్నారు. భారత పార్లమెంటులో మాత్రం భాజాపా ప్రభుత్వము కార్మిక ఉద్యోగ ఏజెంట్ల రైతు వ్యతిరేక విధానాల్ని అవలంబిస్తూ పెట్టుబడిదారి వర్గాలకు ఎర్ర తివాచీలు పరచడంను ప్రశ్నించారు ప్రభుత్వ రంగ సంస్థల్ని పళ్లెంలో పెట్టి అందజేయడం, ఏజెంట్లు ఉద్యోగులు కార్మిక వర్గంతో కలిసి ఐక్య పోరాటాలు చేసి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఏజెంట్ల కమిషన్ పెంచాలని క్లాబ్యాక్ కమీషన్ నిబంధనను రద్దు చేయాలని అన్నారు ఇన్సూరెన్స్ పాలసీలపై జిఎస్టి రద్దు చేయాలని 100% ఎఫ్డిఐ ని వెనక్కి తీసుకోవాలని బీమా సుగం, భీమా విస్తార్ బీమా వాహక్ ప్రతిపాదనను రద్దు చేయాలని డిమాండ్ చేసారు ఎల్ఐసి ఏజెంట్లకు ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు దేశంలోని 19 కోట్ల పట్టాదారులకు పాలసీదారులకు బోనస్ పెంచి ఇవ్వాలని అన్నారు 14 లక్షల ఏజెంట్ల చార్టర్ ఆఫ్ డిమాండ్స్ ని వెంటనే ఆమోదించి ఆదుకోవాలనిఅన్నారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు ధర్నా కార్యక్రమంలో వరంగల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తాళ్లూరి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి కాముటము స్వామి కోశాధికారి ముద్దు రమేష్ అశోక్ బాబు పొగాకు సారయ్య మార్ద గణేశు తదితరులు పాల్గొన్నారు

### నూతన వధూవరులను ఆశీర్వదించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్

**పులి సమయం మహబూబాబాద్ నవంబర్ 29:**
శుక్రవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేరడా గ్రామం లో జరిగిన నవీన్ అరుణ నూతన దంపతుల వివాహ వేడుక లో పాల్గొన్నారు నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్,తో పాటుగా టీం సభ్యులు నూతన దంపతులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో తెలంగాణా



రాష్ట్ర బికే వీరయ్య, ఎడ్యుకేషన్ సెల్ రాజేష్, మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు జైపాల్ రెడ్డి, గోలపల్లి మహేష్, వీరభద్రం, శ్రావణి, స్రవంతి, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# ఉద్యమనాయకత్వాన్ని కలుపు కుంటే మనదే రాజ్యం

## పదేళ్లలో చేసిన తప్పులు మళ్ళీ చెయ్యొద్దు

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ నవంబర్ 29:**




స్వరాష్ట్ర కెసిఆర్ పాలన పదేళ్లలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరగకుండా.. చిన్న పెద్ద అందరిని కలుపుకుపోతే మళ్లీ మనదే రాజ్యం అని తొర్రూరు బీఆర్ఎస్ మాజీ జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ కార్యాల యంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో... మాజీ డేట్ జెడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ తో పాటు గంగారం మండలం టిఆర్ఎస్ అధ్యక్షులు వేణు, కేసముద్రం మండల నాయకులు యాకుబ్ రెడ్డి మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీని కొంత కనువిప్పు చేసే నట్లుగా మాట్లాడారు పదేళ్లు అధికారంలో ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఎమ్మెల్సీలు జిల్లాలో ఉద్యమ నాయకత్వాన్ని గుర్తించలేదన్నారు.. కొత్త నాయకత్వాన్ని నిర్మాణం చేయలేదని ఆరోపణలు చేశారు.పార్టీలో ఎన్ని వర్గాలు గ్రూపులు ఉన్నప్పటికీ. అంతిమం గా తెలంగాణ రాష్ట్ర సాధన రథసారధి కేసీఆర్ నాయకత్వంలో ఐక్యంగా పనిచేయాలని కోరారు.. తెలంగాణ ఉద్యమ కాలం నాటి డాక్యుమెంటరీని ప్రదర్శించడం వలన సభలో టిఆర్ఎస్ శ్రేణులను నిశ్శబ్దానికి గురిచేసింది.. ఉద్యమ కాలంనాటి ఘట్టాలను గమనించిన టిఆర్ఎస్ శ్రేణులు కెసిఆర్ కు ఫిదా అయ్యారు.

### చంద్రు గొండ శివశక్తుల సమావేశ ముఖ్య అతిధి విమానాశ్రయంలో స్వాగతం



**తొలి సమయం ఇల్లందు నవంబర్ 29:**
విశ్వహిందూ మహాసంగ్ ఆధ్వర్యంలో శనివారం శివశక్తుల పూజారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న బిజెపి వైస్ ప్రెసిడెంట్ ఉత్తర భారతీయ మోర్చా ముంబై శ్రీ వీరేంద్ర ధీరదాస్ శర్మకు కర్ణాటక మహామంత్రి మహావీర్ కొరివికి బసవరాజ్ సూరజ్కు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో స్వాగతం పలికారని విశ్వ హిందూ మహాసంగ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మద్దిశెట్టి సామేలు ఓ ప్రకటనలో తెలియజేశారు.

# మృతుడు కేబుల్ ఆపరేటర్ రమేష్‌కు ఆర్థిక సహాయం



**తొలి సమయం ఇల్లందు నవంబర్ 29:**
ఇటీవల అనారోగ్యంతో సబ్ జైలు బస్తీకి చెందిన కేబుల్ ఆపరేటర్ రమేష్ (పుష్ప రాజ్) అనారోగ్యంతో మృతి చెందినది విదితమే. ఆయన కుటుంబానికి కేబుల్ ఆపరేటర్స్ అండ్ ఇంటర్నెట్ అసోసియేషన్ వారు వెంటనే స్పందించి 12,500 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.అదేవిధంగా ఆ కుటుంబానికి సహాయం చేసిన ఆపరేటర్ కి, ఎంఓఎస్ఓ లకు అసోసియేషన్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో కిరణ్ ఫయాజ్ రాజేష్ వేణు తదితరులు పాల్గొన్నారు


### పోటు ప్రసాద్ మృతికి సంతాపం ప్రకటించిన పలువురు ప్రముఖులు

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 29 :**
ఖమ్మం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మృతులు ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కు పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించారు వారిలో వరుసగా కొత్తగూడెం శాసన సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలంగాణ ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కె ఎస్ సబీర్ భాష వామపక్ష పార్టీల జిల్లా నాయకులు వివిధ జిల్లాల ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌లో జోష్ నింపిన
# దీక్షాదివస్

- తెలంగాణ సాధనోద్యమ ఘట్టాల డాక్యుమెంటరీ ప్రదర్శనకు మంత్రముగ్ధులైన టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
- 1956 లో తెలంగాణను సమైక్యాంధ్రలో విలీనం రోజున్నే తెలంగాణకు అన్యాయం..
- తెలంగాణ ఉద్యమంపై చంద్రబాబు నాయుడు చేసిన కుట్రలు వివరణ



తెలంగాణ వచ్చిన తర్వాత టిఆర్ఎస్ పార్టీలో ఉద్యమ నాయకత్వం లేదు తప్పులు సవరించుకొని అడుగులేస్తే మళ్లీ మనదే తెలంగాణ.నా తెలంగాణ కోటి ఎకురాల మాగాణి అనే ఆకాంక్షతో తెలంగాణ సాధానోద్యమ రథసారథి కెసిఆర్,తెలంగాణ వచ్చుడో సచ్చుడా అనే బలమైన నినాదంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని మాజీ ఎంపీ టీఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ కల్వకుంట్ల కవిత అన్నారు.. జిల్లా కేంద్రంలోని కోర్టు సెంటర్లో అమరవీరుల స్మారక స్తూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఇక్కడ నుంచి ప్రారంభించి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ నవంబర్ 29:** నా తెలంగాణ కోటి ఎకురాల మాగాణి అనే ఆకాంక్షతో తెలంగాణ సాధానోద్యమ రథసారథి తెలంగాణ వచ్చుడా!కెసిఆర్ సచ్చుడా అనే బలమైన నినాదంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని మాజీ ఎంపీ టీఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ మాలోత్ కవిత అన్నారు.. జిల్లా కేంద్రంలోని కోర్టు సెంటర్లో అమరవీరుల స్మారక స్తూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు దీక్షాదివస్ కార్యక్రమాన్ని స్తూపం నుంచి ప్రారంభించి, తెలంగాణ ఉద్యమ రథసారథి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బిఆర్ ఎస్ భవన్ లో జరిగిన దీక్షాదివస్ సభాలో మాజీ ఎంపీ, బిఆర్ఎస్ మానుకోట జిల్లా ఇంచార్జ్ మాలోత్ కవిత మాట్లాడారు. . 2009 నవంబర్ 09న సిద్ది పేట ల దీక్షాదివస్ దిగారు అన్నారు.ఈరోజుతో 15 ఏళ్లకు చేరుకున్నది అన్నారు తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కెసిఆర్ పార్టీని స్థాపించారని అన్నారు.. కెసిఆర్ చుక్క రక్తం చిందించకుండా శాంతియుతంగా ఎన్నెన్నో ఉద్యమరూపాలను ఎంచుకొని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచారన్నారు. సకల జనుల సమ్మె ఒక మహా ఉద్యమ రూపంగా తీసుకున్నారని అందులో సబ్బండ జనాలను మమేకం చేశారని అన్నారు. మాజీ శాసనసభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ.. సమైక్యవాది జగన్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని బలహీనపరిచే కుట్రలో భాగంగా ఓదార్పు యాత్ర పేరున మానుకోటకు వచ్చారని అన్నారు.. జగన్ గో బ్యాక్ అంటూ మానుకోట యుద్ధభూమిగా మారిపోయిందని అన్నారు.. తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నా మానుకోట జనం రాళ్లతో సమైక్యవాది జగన్ ను పొలిమేర దాటించిన త్యాగాలను తెలంగాణ రాష్ట్ర చరిత్రలో నిక్షిప్తమై ఉన్నదని అన్నారు.. కెసిఆర్ సారథ్యంలో జరిగిన ఉద్యమ ఘట్టాలలో మానుకోటకు ఒక ప్రత్యేకత ఉన్నదని, ఆ పోరాటాల చరిత్ర ఫలితంగా మనందరం ఈ స్థానంలో ఉన్నామని గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.. దీక్ష దివస్ ఇంచార్జ్ కోటేశ్వరరావు, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1956 లోనే తెలంగాణను ఆంధ్రాలో విలీనం చేసినప్పుడే కుట్రకు పునాదులు పడ్డాయి అన్నారు,అక్కడ నుండి మొదలైన కుట్ర ఫలితంగా తెలంగాణ కష్ట నష్టాలకు కోర్చుకుంటూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఆరు దశాబ్దాలుగా కొనసాగిందన్నారు.. 1969లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమం విద్యార్థి అమరవీరుల రక్తంతో ఈ నేల తడిసింది అని అన్నారు. అలాంటి తెలంగాణ ఉద్యమాన్ని శాంతియుతంగా ముందుకు తీసుకుపోయి.. చుక్క రక్తం చిందకుండా రాష్ట్రం సాధించిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు.. తెలంగాణ వ్యవసాయం అడుగంటి పోయిందని. రైతులు వలసలతో గ్రామాలకు గ్రామాలే ఖాళీ చేసి పోయారని. సమైక్యఆంధ్ర లో చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీలు రెండుసార్లు పెంచినప్పుడు కెసిఆర్ తెలుగుదేశంలో ఉండి కూడా. ఎదురు తిరిగాడని, తెలంగాణకు జరిగే అన్యాయాన్ని చూసి చలించి పోయాడని గుర్తు చేశారు, అలా సాధించిన తెలంగాణలో మళ్లీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుంటేనే సార్ధకత ఉంటుందని అన్నారు. తెలంగాణ సాధన ఉద్యమ ఘట్టాల డాక్యుమెంటరీ ప్రదర్శనతో బిఆర్ఎస్ పార్టీశ్రేణులు నాయకులు, కార్యకర్తలు మంత్ర ముద్దులు అయ్యారు.. ఒకింత బిఆర్ఎస్ పార్టీకి జోష్ నింపినట్లు అయ్యింది.. ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, రెడ్యా నాయక్ అంగోత్ బిందుమున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి బాణోత్ రవి కుమార్ యాకుబ్ రెడ్డి మంగళంపల్లి శ్రీనివాస్ ఎండీ ఫారీద్ ఉద్యమనాయకులు ,మహబూబాబాద్ జిల్లా మండలాల పార్టీ అధ్యక్షులు ,ముఖ్యకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# పేదల బియ్యం స్మగ్లింగ్ కేంద్రంగా కాకినాడ

**కాకినాడ,అక్టోబర్ 29 :** కాకినాడ ఓడ రేవు నుంచి బుధవారం పెద్దమొత్తంలో పేదల రేషన్ బియ్యం తరలింపు వ్యవహారం అలజడి రేపింది. యాంకరేజీ పోర్ట్ నుంచి పశ్చిమ ఆఫ్రికాకు వెళ్లేందుకు సిద్ధమైన స్టెల్లా ఎల్ నౌకలో 640 టన్నుల బియ్యంతో పాటు అదే పోర్టులో మరో నౌకలోకి బియ్యం ఎక్కించేందుకు వెళ్తున్న బార్జ్ ఐవీ 0073లో ఉన్న 1064 టన్నుల బియ్యాన్ని బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ గుర్తించారు. మొత్తంగా ఆ బియ్యం విలువ 6 కోట్ల 64 లక్షల 60 వేల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే బియ్యం (పీడీఎస్) అడ్డదారిన కాకినాడ పోర్టు ద్వారా తరలిపోతోందని జిల్లా కలెక్టర్‌కు పక్కాగా సమాచారం వచ్చింది. వెంటనే ఆయన బార్జ్‌లు నిలిపే ప్రాంతం నుంచి పోలీస్, పోర్ట్, మెరైన్, రెవెన్యూ పౌర సరఫరాల బృందంతో కలిసి ఐదు నాటికల్ మైళ్ల (సుమారు తొమ్మిది కిలోమీటర్ల) దూరం





సముద్రంలో ప్రయాణించి స్టెల్లా ఎల్ నౌక వద్దకు చేరుకున్నారు. ఆ నౌక పశ్చిమ ఆఫ్రికాకు వెళ్లేందుకు సిద్ధంగా ఉంది. సుమారు 52 వేల టన్నుల సామర్థ్యం ఉన్న ఈ నౌకలో 38 వేల టన్నుల బియ్యం లోడ్ కాగా అందులో 640 టన్నులు పీడీఎస్ బియ్యం అని గుర్తించారు. నౌకలోని ఐదు కంపార్ట్‌మెంట్లలో ఉన్న బియ్యం నమూనాలను అక్కడికక్కడే రసాయనాలతో పరీక్షించారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రెండు నెలల కిందట జరిపిన తనిఖీల్లో సీజ్ చేసిన బియ్యాన్ని ఇటీవల బ్యాంకు గ్యారెంటీతో విడుదల చేశారు. ఇప్పుడు పట్టుకున్న బియ్యం నిల్వలు అప్పటివేనా? లేదా లెక్కలోకి ఎక్కని వేరే నిల్వలా? అనే దానిని అధికారులు పరిశీలిస్తున్నారు. నౌకలో ఉన్న 640 టన్నుల బియ్యానికి సంబంధించి 22 ఎగుమతి కంపెనీల రశీదులు ఉన్నాయి. బార్జ్ ఐవీ 0073లో ఉన్న 1064 టన్నుల బియ్యం మరో రెండు కంపెనీలకు చెందినదిగా అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అయితే, పట్టుబడిన బియ్యం ఇంకా సీజ్ చేయలేదు. ఆ బియ్యం రశీదులు తనిఖీ చేస్తున్నారు. తనిఖీలు పూర్తయ్యాక నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# దుబాయ్‌లా భారత్‌లో టాక్స్ ఫ్రీ స్టేట్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 29 :** కేంద్ర ప్రభుత్వం కొంత కాలంగా పన్ను విధానంలో మార్పులు చేయలేదు. అయితే కొత్త పన్ను విధానంలో మాత్రం.. కీలక మార్పులు చేస్తోంది. ఇటీవల స్టాండర్డ్ డిడక్షన్ కూడా పెంచింది. ఇదే సమయంలో పన్ను శ్లాబుల్ని కూడా సవరించింది. మరింత సరళీకృతం చేసింది. దీంతో మధ్య తరగతి ప్రజలకు, మధ్య ఆదాయ వర్గానికి ఉపశమనం కలిగింది. మన దేశంలో నిర్దిష్ట పరిమితికి మించి సంపాదించే డబ్బుపై ప్రభుత్వానికి ఇన్‌కంటాక్స్ చెల్లించాల్సి వస్తుంది. ఇక ఎంత ఆదాయంపై టాక్స్ ఎంత కట్టాలి అనేది .. ఆయా టాక్స్ శ్లాబులపై ఆధారపడి ఉంటుంది. పాత పన్ను విధానంలో.. కొన్ని టాక్స్ సేవింగ్ ఇన్వెస్ట్‌మెంట్లతో పన్ను మినహాయింపులు పొందొచ్చు. ప్రపంచంలోనే అత్యంత ధనిక నగరాల్లో ముందు వరుసలో ఉన్న దుబాయ్‌లో టాక్స్ ఉండదన్న సంగతి తెలిసిందే. ఇక మన దేశంలో కూడా ఇలాంటి ఒక రాష్ట్రం ఉంది. సిక్కిం రాష్ట్ర ప్రజలు.. కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి పన్ను కట్టాల్సిన పని లేదు. వీరికి టాక్స్ పేమెంట్స్ నుంచి మినహాయింపు ఉంది. మన దేశంలో అత్యంత తక్కువ జనాభా ఉన్న రాష్ట్రం కూడా ఇదే. భారత్‌లో 22వ రాష్ట్రంగా గతంలో విలీనమైంది. 1975లో ప్రత్యేకంగా ఒక రెఫరెండం నిర్వహించి మరీ సిక్కింను దేశంలో విలీనం చేశారు. అప్పుడే సిక్కింను పరిపాలిస్తున్న రాజు.. విలీనం కోసం ఒక షరతు పెట్టారు. ఇప్పటివరకు అంటే 1975కు ముందు పన్ను చెల్లింపుల్లో తాము ఎలాంటి చట్టాలు, నిబంధనలు పాటిస్తున్నామో.. విలీనం అయిన తర్వాత కూడా అలాగే ఉండాలని సూచించారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101